## పర్యావరణ స్పృహను పెంపొందించిన ఎకో-గణేశ





**జిన్నారం/ పటాన్ చెరు ఆగస్టు 26 (నినాదం):** పర్యావరణ అనుకూల గణేశ విగ్రహ తయారీ కార్యక్రమాన్ని గీతం, హైదరాబాదులోని ఉమెన్ లీడర్స్ ఫోరం (డబ్ల్యూఎల్ఎఫ్) మంగళవారం నిర్వహించింది. కృత్రిమ రంగులు లేదా రసాయనాలు లేకుండా సహజ పదార్థాలతో విగ్రహాలను తయారుచేసి తమ పర్యావరణ స్పృహను చాటుకున్నారు. అందుకు అవసరమైన బంక మట్టి, విత్తనాలను వారు విద్యార్థులకు అందజేశారు. సాంప్రదాయ పూజ తరువాత, ఈ విగ్రహాలను నివాస ప్రాంగణాలు లేదా తోటలలో నిమజ్జనం చేసేలా రూపొందించారు. ఈ కాలుష్య రహిత అభ్యాసం, పర్యావరణాన్ని కూడా పెంపొందిస్తుంది. దీనికి సమాంతరంగా, రుద్రారంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సంస్కృతి, అన్వేషణ అనే గీతం విద్యార్థి విభాగాలు, పర్యావరణ హిత గణపతి విగ్రహాల తయారీ కార్యక్రమాన్ని చేపట్టాయి. రెండు కార్యక్రమాలలో వందేసి మంది చొప్పున విద్యార్థులు పాల్గొని, హరిత సందేశాన్ని మరింత వ్యాప్తి చేశారు. వినూత్న కార్యక్రమాన్ని సందేశాత్మకంగా చేపట్టిన విద్యార్థి బృందాల అధ్యక్షులు, సభ్యులను గీతం ఉన్నతాధికారులు ప్రశంసించారు.

## నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



**జిన్నారం/పటాన్ చెరు ఆగస్టు 26 (నినాదం):** వినాయక చవితి పురస్కరించుకొని పటాన్ చెరు పట్టణంలోని సాకి చెరువులో చేపడుతున్న నిమజ్జన ఏర్పాట్లను పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మంగళవారం ఉదయం పరిశీలించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్తు, గజ ఈతగాళ్లు, క్రేన్లు ఏర్పాటు చేయడంతో పాటు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో చేసే విగ్రహాలను చెరువులలో నిమజ్జనం చేస్తే జల కాలుష్యం ఏర్పడే ప్రమాదం ఉండటంతో.. గత కొన్ని సంవత్సరాలుగా సాకి చెరువు కట్టపై తాత్కాలికంగా గుంతలు తీసి నిమజ్జన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసి భక్తులు ఇందుకు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బల్దియా ఏఈ శివ కుమార్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా కృషి చేయాలి

### కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా కృషి చేయాలని కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ సంబంధిత అధికారులను కోరారు. మంగళవారం స్థానిక కంటెస్టెడ్ కార్పోరేటర్ రాధాకృష్ణ పిలుపు మేరకు సాయి నగర్ లో రవికుమార్ యాదవ్ డ్రైనేజ్ వ్యవస్థను, రోడ్ల పరిస్థితిని సందర్శించారు. ఎన్నో రోజుల నుండి పొంగిపొర్లుతున్న డ్రైనేజీ, అధ్వానంగా మారిన స్మశాన వాటిక వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆయనకు తెలియజేశారు. అనంతరం రవికుమార్ యాదవ్ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కి, ఉప కమిషనర్ కి, భూగర్భ డ్రైనేజీ అధికారులకు స్థానికంగా నెలకొన్న సమస్యలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ ప్రజా సమస్యల పరిష్కారానికి తాను ఎల్లవేళలా కృషి చేస్తున్నానని తెలిపారు. స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి, రంజిత్, శివ యాదవ్, ఆనంద్, రాము పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయం

### పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి (నినాదం) :** ప్రజా సంక్షేమమే తన ప్రధాన ధ్యేయమని, స్థానికంగా నెలకొన్న డ్రైనేజి, మంచి నీటి సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. మంగళవారం వివేకానంద నగర్ లోని వారి కార్యాలయంలో పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీని మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీ వాసులు పలు సమస్యలపై అలాగే చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆదిత్య నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలో మౌలిక వసతులు కలిపించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఆదిత్య నగర్ కాలనీలో రోడ్డు నెంబర్ 13, అంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల ను పూర్తి కోరారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ త్వరలోనే ఆదిత్య నగర్ కాలనీలో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను, త్వరితగతిన పరిష్కరిస్తామని, త్వరలనే అవసరమున్న చోట రోడ్లను, యూజీడీ పైప్ లైన్ లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఆదిత్య నగర్ కాలనీ ప్రెసిడెంట్ మహమ్మద్ ఖాసీం, మహమ్మద్ మొయిజ్, సయ్యద్ రిజ్వాన్, మహమ్మద్ ఫజల్, డాక్టర్ నరేష్, మహ్మద్ అసిఫ్, వెంకటేష్, మహమ్మద్ అహ్మద్, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలకు జాగ్రత్తలు పాటించండి

**మండపాల వద్ద సిసి కెమెరాలు అమర్చండి**

**నిమజ్జనానికి డీజేలు వాడకూడదు**

**నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు**




**జిన్నారం/ పటాన్‌చెరు ఆగస్టు 26 (నినాదం):** కుల మతాలకు అతీతంగా నిర్వహించుకునే గణపతి నవరాత్రులను శాంతియుత, ఆహ్లాదకరమైన వాతావరణంలో గణేష్ నవరాత్రుల ఉత్సవాలను నిర్వహించుకునేలా ఏర్పాటు చేసుకోవాలని సిఐ నయీముద్దీన్ గుమ్మడిదల స్టేషన్ హౌస్ ఆఫీసర్ లక్ష్మీకాంత్ రెడ్డి సూచించారు. మంగళవారం రైతు వేదికలో ఏర్పాటుచేసిన పీస్ కమిటీ మీటింగ్లో వారు మాట్లాడుతూ... వినాయక మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ సౌకర్యాలు కలిపిస్తుందని, నాణ్యమైన విద్యుత్ పరికరాలు వాడి ఆ సదుపాయాన్ని సక్రమంగా ఉపయోగించుకోవాలని చెప్పారు.మండపాల వద్ద సీసీ కెమెరాలు అమార్చుకోవాలని స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శబ్ద కాలుష్యం లేకుండా గణేష్ నిమజ్జనానికి డీజేలు వాడకుండా వినాయక నవరాత్రులను శాంతియుతంగా నిర్వహించుకోవాలని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.సాధ్యమైనంత వరకు మండపాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆయా కమిటీ సభ్యులు స్వీయ నియంత్రణ చేయాలని అన్నారు.మండల తహసిల్దార్ పరమేశం,ఎంపీడీవో ఉమాదేవి మాట్లాడుతూ.... నిమజ్జనానికి గ్రామాల పంచాయతీల తరుపున ఆయా ప్రాంతంలో అన్ని ఏర్పాట్లు చేసామని,ఎలాంటి అసౌకర్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. మండల విద్యుత్ శాఖ అధికారి దుర్గాప్రసాద్, రవీందర్ మాట్లాడుతూ.... మండపాల వద్ద ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భద్రకాళి శ్రీ వీరభద్ర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాపరెడ్డి ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు యువజన సంఘాల నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోత.. రైతన్నకు ఘోష.!



**జిన్నారం/ పటాన్ చెరు ఆగస్టు 26 (నినాదం):** యూరియా కొత రైతన్నకు చుక్కలు చూపిస్తున్నది. సాగు పనులు మానుకొని పొద్దస్తమానం ఎరువుల కోసం పడిగాపులు కాసినా యూరియా బస్తాలు దొరకడం గగనం అవుతుందని రైతులు ఆందోళనకు దిగారు. మంగళవారం జిన్నారం కేంద్రంలో యూరియా కోసం మండలంలోని వివిధ గ్రామా ల నుంచి రైతులు భారీ ఎత్తున తరలొచ్చారు. ప్రతి రైతుకు రెండు బస్తాల చొప్పునా పంపిణీ చేస్తుండటంతో మహిళలు, వృద్ధులు చేరుకున్నారు. సొ సైటీ, ఫర్టిలైజర్ దుకాణాలకు యూరియా సరఫరా చేయడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపిస్తూ కార్యాలయం ఆవరణలో రైతులు ఆందోళన చేయడంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొన్నది. మూడు రోజుల నుంచి యూరియా కోసం పడిగాపులు కాసినా కేవలం ఒక లారీ యూరియాను పంపడంతో ఏమూలకు సరిపోతుందని రైతులు మండిపడ్డారు. నాట్ల వేళ పనులు మానుకొని, పస్తులు ఉంటూ యూరియా కోసం ఉదయాన్నే తిని తినక ఎండల సైతం లెక్కచేయక క్యూలైన్లలో వేచి ఉన్నా ఫలితం లే కుండా పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గత వారం రోజుల నుంచి జోరుగా వర్షం కురుస్తుందని యూరియా వేయకపోతే పంట చేతికి రాదని, ఇక్కడికి వస్తే అధికారులు అరకొరగా అందించి బడా రైతులకు రాత్రిరాత్రికే తరలిస్తున్నారని ఆరోపించారు.

# కానాజిగూడ కల్వర్టు (బ్రిడ్జి) పనులు తుది దశకు

- త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం
- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, ఆగస్టు 26 (నినాదం):** మల్కాజ్గిరి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు జోరుగా సాగుతున్న నేపథ్యంలో, వెంకటాపురం డివిజన్ పరిధిలోని కానాజిగూడ కల్వర్టు (బ్రిడ్జి) నిర్మాణ పనులను మల్కాజ్గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి పరిశీలించారు. రూ. 2.3 కోట్ల వ్యయంతో నిర్మాణం జరుగుతున్న ఈ బ్రిడ్జి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి రానుందని ఆయన తెలిపారు.స్థానిక కార్పొరేటర్లు, బిఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులతో కలిసి జరిగిన ఈ సందర్శనలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ "ఈ బ్రిడ్జి కోసం నిధులను పొందేందుకు చాలా కృషి చేశాం. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులను వేగవంతం చేశాం. కొద్ది రోజుల్లోనే ఈ బ్రిడ్జి పూర్తయ్యి, స్థానిక ప్రజలకు ఉపయోగపడేలా అందుబాటులోకి తీసుకురానున్నాం అని చెప్పారు.పలువురు స్థానిక కాలనీవాసులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని బ్రిడ్జి పనుల పర్యవేక్షనకు సంతృప్తి వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సబితా అనిల్ కిషోర్ గౌడ్, శాంతి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, రావుల అంజయ్య, జేఏసీ వెంకన్న, తోట నరేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, మేకల రాము యాదవ్, అమీనుద్దీన్, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, శోభన్ బాబు, లక్ష్మణ్ యాదవ్, మోసిన్, శ్రీనివాస్, సురేష్, శరణగిరి, యాదగిరి గౌడ్, శివ గౌడ్, సాయి గౌడ్, సుమన్ గౌడ్, వాసు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు



**అల్వాల్, ఆగస్టు 26 (నినాదం):** గౌరవ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు మచ్చ బొల్లారంలో మట్టి గణపతి విగ్రహాలు ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ గ్రహీత నర్ల సురేష్ మాట్లాడుతూ మట్టి విగ్రహాలను పట్టి స్థితం పరివారన్నది కాపాడుదాం అన్నారు. మట్టి వినాయకులను పటిక్షించాలి భవిష్యత్తు తరాల సమాజ శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని మట్టి విగ్రహాలను నెలకొల్పి ఉత్సవాలను నిర్వహించుకుందాం మన ఆచార సంప్రదాయాలకు నాయక చవితి పండుగ మట్టి విగ్రహాలతో పెట్టిన భగవంతుని చేసిన పూజలు పలుస్తాయని ఆయన తెలిపారు మచ్చ బొల్లారంలో ప్రజలకు ఉచితంగా మట్టి గణపతులను భక్తి మార్గంలో జీవితం సాగిస్తే భగవంతుడు ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలు కలిగిస్తాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో డోలి రమేష్, బొబ్బిలి మధుసూదన్ రెడ్డి, పవన్ ,ప్రశాంత్ రెడ్డి, శంకర్ రెడ్డి, జావిద్ మహేష్, సరిత, రమేష్, సులోచన, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# భక్తులందరూ స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించాలి



**మహేశ్వరం, ఆగస్టు 26 (నినాదం) :** భక్తులందరూ స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించాలని సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం ఘట్టుపల్లి వీర హనుమాన్ టెంపుల్ లో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజు గొల్లూరి ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా మహేశ్వరం పోలీస్ స్టేషన్ సీఐ వెంకటేశ్వర్లు హాజరైనారు. ఈ సందర్భంగా సీఐ మాట్లా డుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక శు భాకాంక్షలు తెలిపారు. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో పూజించాలని కోరారు. వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించడం పర్యావరణానికి మంచిది మరియు స్థానిక కళాకారులకు ప్రోత్సహించినట్టు ఉంటుంది.అందరూ సాధ్యమైనంత వరకు మట్టి వినాయకులను పెట్టాలని యూత్ కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రసాద్,కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇమ్మడి ప్రవీణ్ పటేల్,ఆవుల రమేష్, మంత్రి బాలరాజ్,బొల్లు కుమార్,యూత్ కాంగ్రెస్ వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు సుధాకర్, నాగేందర్, భాస్కర్, రవీందర్, రాజశేఖర్, ఆకాష్, విజయందర్,రాజు నాయక్, గణేష్ శ్రీకాంత్ సిబ్బంది పెద్దలు భక్తులు ఆలయ కమిటీ సభ్యులు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ మట్టి గణపతిని ప్రతిష్టించాలి

- కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి



**అల్వాల్, ఆగస్టు 26 (నినాదం):** మట్టి గణపతులను పట్టించించడం చాలా మంచి పరిణామమని కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. అల్వాల్ డివిజన్ వార్డు కార్యాలయంలో మట్టి గణపతులను పంపిణీ చేశారు. మట్టి గణపతి లను మాత్రమే పూజించి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త భాస్కర్, లింగారెడ్డి, యాదగిరి గౌడ్, అరవింద కుమార్, హరిబాబు, సాజిద్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలను పంపిణీ చేసిన కార్పొరేటర్



**కాప్రా, ఆగస్టు 26 (నినాదం):** జిహెచ్ఎంసి కాప్రా డివిజన్ పరిధిలోని సైనిక్ పూరి వార్డు కార్యాలయంలో కాప్రా ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను కార్పొరేటర్ స్వర్ణ రాజు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణహితంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని అందుకు అనుగుణంగా జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో మట్టి వినాయకులను అందజేస్తున్నారని ఈ అవకాశాన్ని భక్తులందరూ వినియోగించుకోవాలని తద్వారా విగ్నేశుని పట్ల తమ భక్తి భావాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు. కాప్రా డివిజన్లో 1800మట్టి విగ్రహాలను పంపిణీ చేయనున్నట్టు ఈ అవకాశాన్ని కాప్రా డివిజన్లోని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**కొడంగల్, ఆగష్టు,26 (నినాదం):** ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో యువకుడు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. కొడంగల్ పట్టణ సమీపంలోని ఎన్కెపల్లి గ్రామానికి చెందిన తలారి వినోద్ అనే యువకుడు తన ద్విచక్ర వాహనంపై కొడంగల్ నుండి ఎన్కెపల్లి కి వెళ్తున్న క్రమంలో పరిగి నుండి కొడంగల్ వైపు వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొనడంతో యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. ద్విచక్ర వాహనం పై రాంగ్ రూట్ లో వెళ్ళడమే ఈ ప్రమాదం జరిగినట్లు స్థానిక పోలీసులు పేర్కొన్నారు.తనకు ఉన్న ఏకైక సంతానం రోడ్డుపాలైపోవడంతో మృతుని తల్లి రోధిస్తుంది.మృతుని చిన్ననాన్న రాంచందర్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్సై జివి సత్యనారాయణ తెలిపారు.

## వికారాబాద్ జిల్లా న్యాయవాదుల నిరసన



**వికారాబాద్, ఆగస్టు 26 (నినాదం):** వికారాబాద్ జిల్లా కోర్టులో న్యాయవాదులు తమ విధులను బహిష్కరించారు. నిన్న కూకట్‌పల్లి కోర్టు బార్ అసోసియేషన్ ఈసి సభ్యుడు న్యాయవాది తన్నీరు శ్రీకాంత్‌పై కొంతమంది దుండగులు దాడి చేసిన ఘటనకు నిరసనగా, ఈ రోజు వికారాబాద్ జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బస్వరాజ్ పటేల్ మాట్లాడుతూ రోజురోజుకు న్యాయవాదులపై దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం అవసరం అత్యవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాల్సిన ఉందని అన్నారు. న్యాయవాదులంతా కలసికట్టుగా రక్షణ చట్టం కోసం ఉద్యమించాల్సిన సమయం వచ్చిందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి పోలీస్ వెంకట్ రెడ్డి, న్యాయవాదులు కామల్ రెడ్డి, లవకుమార్, గోవర్ధనరెడ్డి, గోపాలరెడ్డి, యాదవ్ రెడ్డి, సంపూర్ణనంద్, శంకరయ్య, మాధవ్ రెడ్డి, శుక్లవర్ధన్ రెడ్డి, మొహద్ రఫీ, అశోక్ కుమార్, శుభప్రద్ పటేల్, ఆనంద్ గౌడ్, గోపాల్, రాజశేఖర్, మోహన్ రాజు, బాలయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మదర్ థెరిస్సా జయంతి



**మహేశ్వరం ఆగస్టు 26 (నినాదం):** పేదల సేవలో తరించిన మానవతా మూర్తి జీవితాన్ని అభాగ్యుల కోసం త్యాగం చేసిన త్యాగమూర్తి మదర్ థెరిస్సా గారి జయంతి సందర్భంగా ఆ మహినీయురాలి సేవలను గుర్తు చేసుకుంటూ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మదర్ థెరిస్సా చేసిన సేవలు మరుపు రానివి, మరువలేనివి, మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని అన్నారు. పేదలకు, వృద్దులకు, పిల్లలకు పండ్లను పంచారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సిలివేరు మాధవులు, కంటెకర్ వెంకటేష్, ఎరుకల భూమయ్య, నార్ల కంటి లక్ష్మీనారాయణ, కావలి కుమార్, క్యామ మహేష్, దుడ్డు నాగరాజు, కేషని బాలకృష్ణ, కేషని శ్రీకాంత్,శివలింగం, సైదులు, మహిళలు వృద్ధులు, యువజన నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.